# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

శనివారం | 4 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 8


### కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో
# క్రికెట్ టోర్నమెంట్
### కేసీఆర్ సేవాదళం టీషర్టులను ఆవిష్కరించిన మంత్రి



పెద్దపల్లి, ఫిబ్రవరి 03(మనం ప్రతినిధి): కేసీఆర్ సేవాదళం తెలంగాణ ఉపాధ్యక్షులు,జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌ను హోంశాఖ మంత్రి మహమూద్ అలీ,తెలంగాణ ఐడిసి చైర్మన్ వేణుగోపాలచారి,తెలంగాణ స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ ఆంజనేయ గౌడ్,ఆర్టిఐ కమీషనర్ మహమ్మద్ అమీర్‌లతో కలిసి శుక్రవారం కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా బొద్దుల లక్ష్మణ్ మాట్లాడుతూ ఈనెల 17న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకల సందర్భంగా కేసీఆర్ సేవాదళం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఆల్ ఇండియా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంబించామని తెలిపారు. నేటి నుండి ఈనెల 16వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈటోర్నమెంట్‌లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 200జట్లు పాల్గొంటాయని, గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా ఒక లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 50వేల రూపాయలు అందిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించి దేశ రాజకీయాలలో ముఖ్య భూమిక పోషించి ప్రధానమంత్రి కావాలని వారు చేసే



ఈపోరాటంలో వారి అడుగులలో అడుగు వేస్తూ కేసీఆర్‌సేవాదళం దేశవ్యాప్తంగా పనిచేస్తుందని అన్నారు. కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ తయారు చేయించిన కేసీఆర్ సేవాదళం టీ షర్టు లను రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ ఆవిష్కరించిన అనంతరం బొద్దుల లక్ష్మణ్‌ను అభినందించారు. ఈకార్యక్రమ ంలో దేశంలోని మరియు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కేసీఆర్ సేవాదళం సభ్యులు,క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### లాభదాయకమైన ఆయిల్ ఫాం సాగుకు
# రైతును ప్రోత్సహించాలి

- ప్రతి ఎకరానికి ప్రభుత్వం ఏడాదికి 4200సబ్సిడీ అందజేత
- ఈనెల చివరి నాటికి 1500ఎకరాలలో ఆయిల్‌పామ్ సాగు
- ఆయిల్‌పామ్ సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, ఫిబ్రవరి 03(మనం ప్రతినిధి): జిల్లాలో లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లాలో క్లస్టర్, డివిజన్ వారీగా సాగు చేస్తున్న ఆయిల్‌ఫామ్ పంటలపై సంబందిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి విశేషకృషి చేస్తున్నదని, ఆయిల్ పామ్ సాగుఎంతో లాభదా యకమని,రైతులు ప్రత్యామ్నాయ పంటక్రింద ఆయిల్‌ఫామ్ సాగుచేసుకోవాలని సూచించారు. జిల్లాలో 2022-23 సంవత్సరానికి (2600)ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా కాగా,ఇప్పటి వరకు 689మంది రైతులను గుర్తించి 2389ఎకరాల రిజిస్ట్రేషన్ చేశామని, ఇప్పటి వరకు 349రైతులకు చెందిన 1072 ఎకరాలలో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటడం జరిగిందని,మరో 570ఎకరాలలో మొక్కలు నాటేందుకు డీడీలు కట్టడం జరిగిందని అధికారులు వివరించారు. ఆక్టోబర్ మాసంలో సమావేశం నిర్వహించి ఆయిల్‌పామ్ సాగుపెంపు లక్ష్యాలను నిర్దేశించుకున్నామని,గత మూడు నెలలుగా ఎంత మంది రైతులను కలిసి వారికి అవగాహన కల్పించారని,ఎంతమంది సుముఖంగా ఉన్నట్లు గుర్తించారు. ఎంత మంది రైతులు ముందుకు వచ్చారు అనే వివరాలను క్లస్టర్లు వారిగా ఆరా తీశారు. ప్రభు త్వం ఎకరానికి రైతు బంధుకు అదనంగా సంవత్సరానికి రూ.4200సబ్సిడీ అందిస్తుందని,రైతులను విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్‌సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 1500 ఎకరాలలో ఫిబ్రవరి చివరి నాటికి ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటేలా వ్యవసాయవిస్తరణ అధికారులు లక్ష్యాలు నిర్దేశించుకొని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయిల్ ఫామ్ సాగుచేసుందుకు వీలుగా సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఎస్సీ,ఎస్టీ రైతులకు 100శాతం,బీసీ,ఓసీ రైతులకు 5ఎకరాలలోపు 90శాతం ,5ఎకరాలకు పైగా ఉన్నట్లైయితే 80శాతం సబ్సిడీ ఉందని, రైతులు వారివాటా 10శాతం కాని,20కాని జీఎస్టీతో కలిపి డీడీ తీయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 314రైతులక సంబంధించి 1101ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేసమని,వాటిలో ఇప్పటి వరకు 220రైతులకు చెందిన 789 ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు పూర్తి చేశామని,విగిలిన భూమిలో డ్రిప్ ఏర్పాటు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో క్లస్టర్లలో నిర్మించిన రైతు వేదికల్లో ఆయిల్‌పామ్ సాగు సంబంధించి విస్తృత ప్రచారం,అవగాహన కార్యక్రమాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు.

ఈసమావేశంలో జిల్లా ఉద్యానవ న, పట్టు పరిశ్రమలశాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,పెద్దపల్లి మార్టీకల్చర్ అధికారి ఏ.జ్యోతి,రామగుండం,మంథని హార్టీకల్చర్ అధికారి జె.శ్రీకాంత్,వ్యవసాయశాఖ ఏడిఏలు మండల వ్యవసాయశాఖ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### భక్తులకు అసౌకర్యం కలుగకుండా
# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు చేపట్టాలి



### కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మున్సిపల్, ఆలయ అధికారులతో కలిసి వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో పర్యటించి, మహాశివరాత్రి జాతర

మిగతా 2లో..

# మోర్ సూపర్ మార్కెట్ ప్రాంతాన్ని స్మార్ట్ సిటీలో చేర్చాలి

## కలెక్టర్‌కు కార్పొరేటర్ రాపర్తి విజయ వినతి

కరీంనగర్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): కరీంనగర్ నగరపాలక సంస్థ 58వ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ మోర్ సూపర్ మార్కెట్ ప్రాంతాన్ని స్మార్ట్ సిటీ పథకంలో చేర్చి అభివృద్ధి పనులు చేపట్టాలని ఆ డివిజన్ కార్పొరేటర్ రాపర్తివిజయ శుక్రవారం జిల్లా కలెక్టర్ , అడిషనల్ కలెక్టర్‌లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం విజయ మాట్లాడుతూ అతి ముఖ్యమైన మోర్ సూపర్ మార్కెట్ పరిసర ప్రాంత అభివృద్ధిపై మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. లోగడ ఇక్కడ ప్రాంతాన్ని సీఎం అస్యూరెన్స్ నిధులతో అభివృద్ధి చేయడానికి నిర్ణయం తీసుకున్నప్పటికీ నిధుల లేమి కారణంగా అభివృద్ధి పనులు చేయడానికి ఏ కాంట్రాక్టర్ ముందుకు రాలేదన్నారు. మోర్ సూపర్ మార్కెట్ పరిసర ప్రాంతం ఆయా ప్రాంతాల్లోని అంతర్గత కాలనీలకు ముఖ్యంగా ఉందని , ఇక్కడ 40 ఫీట్లతో రహదారి మురికి కాలవ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్న , దాన్ని 30 ఫీట్ల కే పరిమితం చేస్తుండడంతో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. ఇక్కడి ప్రాంతంలో కొంతమంది రహదారిని తక్కువగా చూపెట్టి అనుమతులు పొందారని, ఇంటి నిర్మాణ అనుమతులను పున పరిశీలన చేసి వెంటనే రద్దు పరిచి, 40 ఫీట్ల



రహదారి మురికి కాలువ నిర్మాణ పనులు చేయడానికి తక్షణం చర్యలు చేపట్టాలని, పూర్తిగా ఇక్కడి అభివృద్ధి పనులను స్మార్ట్ సిటీ పనుల కింద చేపట్టాలని ఆమె కోరారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### హాజరైన చెన్నమనేని వికాస్ దీప



కోనరావుపేట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, కళ్యాణం, నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చెన్నమనేని వికాస్ దీప ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి చీరె, సారే బహుకరించారు. అనంతరం వికాస్ దీప మాట్లాడుతూ మండలంలో మారుమూల గ్రామమైన ఎగ్లాస్‌పూర్ మరింత అభివృద్ధి చెంది ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందేలా చూడాలన్నారు. గ్రామస్తులందరూ ఐకమత్యంతో ఉత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లవ్వ, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నర్సింగం, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మనువాద మతోన్మాద బడ్జెట్



గంభీరావుపేట, ఫిబ్రవరి 03( మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దళితుల వ్యతిరేక మనువాద మతోన్మాద బడ్జెట్ అని జిల్లా మహానాడు అధ్యక్షులు దోసల చంద్రం అన్నారు.శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో గత సంవత్సరం ంటే ఈ సంవత్సరం బడ్జెట్ తక్కువగా కెటాయించటం దుర్మార్గమన్నారు.

## ఆర్మీలో ఉద్యోగాలు పొధించిన శాలిని డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు




కొత్తపల్లి ఫిబ్రవరి 03( మనం న్యూస్): కరీంనగర్ శివారు చింతకుంటలోని శాలిని డిఫెన్స్ అకాడమీకి చెందిన 27మంది విధ్యార్థులు ఇండియన్ ఆర్మిలో అగ్ని వీర్లుగా ఉద్యోగాలు సాధించారు.10వ తరగతి అర్హతతో రక్షణ రంగంలో ఉద్యోగాలు సాధించడంపట్ల సంతోషంగా ఉందని ,అకాడమీ ప్రారంభించిన మొదటి బ్యాచ్‌లో నే 27మంది అగ్నివీర్‌కు ఎంపికయ్యారని శాలిని డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ మామిడిపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఈ నెల 21నుండి తమకు కెటాయించిన ట్రైనింగ్ సెంటర్లో రిపోర్టు చేయనున్నారని డైరెక్టర్ తెలిపారు.

## భక్తులకు అసౌకర్యం కలుగకుండా మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు చేపట్టాలి



మొదటి పేజీ తరువాయి..

సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముందుగా కలెక్టర్ గుడి చెరువు ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న తాత్కాలిక టాయిలెట్లను పరిశీలించారు. 50 టాయిలెట్లు, 30 షవర్ బాత్ లు, 25 దుస్తులు మార్చుకునే గదులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆలాగే 7 మే ఐ హెల్ప్ యూ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూడు రోజుల పాటు వైభవోపేతంగా నిర్వహించే ఈ మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం లక్ష్మీగణపతి కాంప్లెక్స్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో చేపడుతున్న బస్తీ దవాఖాన నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం 13 లక్షల రూపాయలతో ఈ బస్తీ దవాఖనను నిర్మిస్తున్నామని, మహాశివరాత్రి కల్లా బస్తీ దవాఖాన ప్రారంభించేలా చూడాలని అన్నారు. తదనంతరం బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులను పరిశీలించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఆలయ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాల, మండల పరిషత్ పాఠశాలల్లో మన బస్తీ – మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మన బస్తీ – మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ రాజు, ఆలయ ఈఈ రాజేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గోవిందనామ స్మరణతో మారుమోగిన సింగాపురం

### -వైభవంగా ప్రారంభమైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



హుజూరాబాద్‌రూరల్,ఫిబ్రవరి 03,(మనం న్యూస్) : మండలంలోని సింగాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గోవింద నామ స్మరణతో మారుమోగింది. పద్మ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వస్తి పుణ్యాహవాచనము, రక్షా బంధనము, రిత్విక్ వరణము, వేదపారాయణము, శాలా ప్రవేశము, అగ్ని ప్రతిష్ట, చతుస్థానార్చన, హవనము తదితర కార్యక్రమాలను వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగాయి. శేష వాహనంపై స్వామి వారి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను రథంపై నిలిపి ఉరేగించారు. భక్తుల గోవింద నామస్మరణ చేస్తూ పూలమాలతో అందంగా అలకరించిన రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. ప్రముఖ వేద పండితులు షణ్ముఖశర్మ ఆద్వర్యంలో ఆలయ అర్చకులు రఘునాథ ఆచార్యులు వేదపఠనం చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మూల విరాట్‌లను సర్వంగ సుందరంగా అలకరించగా, విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు ఆలయ నిర్మాణ కర్త, మాజీ రాజ్య సభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు సరోజనీదేవి దంపతులు, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ డాక్టర్ శమిత దంపతులు, ఆలయ కమిటి సభ్యులు వొడితెల కిషన్‌రావు, శ్రీనివాస్‌రావు, డాక్టర్ పవన్‌కుమార్, ఇంద్రనీల్, కటంగూరి రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పేరాల గోపాల్‌రావు, తుమ్మల శ్రీరామ్‌రెడ్డి, కేతిరి గోపాల్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పనిచేసేదే కెసిఆర్ ప్రభుత్వం

## నాస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు



ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): భారతదేశంలోనే ప్రజా సంక్షేమం గురించి పనిచేసే ఏకైక ప్రభుత్వం కెసిఆర్‌దని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు, 30 డబుల్ బెడ్ రూం భవనాల నిర్మాణాల పనులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపిపి పిల్లి రేణుక కిషన్ , సర్పంచ్ ముక్క మధుకర్ లతో కలిసి ఆయన శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ 20 లక్షల రూపాయల వ్యయంతో అక్కపెల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి, 30 మంది నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలకు కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కెటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కెసిఆర్ హయాంలో ప్రజా సంక్షేమానికి, గ్రామ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నా రన్నారు. గ్రామాలు, పట్టణాల్లో అసమానతలను తొలగించే ప్రయత్నంలో అందరి జీవన ప్రమాణాలు పెంచడానికి గ్రామీణ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నాయని, వీటిని ప్రజలు నమ్మరని తెలిపారు. ప్రజల కోసం పనిచేస్తోన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి మద్దతుగా నిలవాలని రవీందర్‌రావు కోరారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి కెసిఆర్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపిపి పిల్లి రేణుక మాట్లాడుతూ అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు మనమంతా రుణపడి ఉంటామన్నారు, రానున్న ఎన్నికల్లో కెసిఆర్ ముఖ్యమంత్రి గా మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు చాంద్, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, వైస్ ఎంపిపి కదిరే భాస్కర్ గౌడ్, తహసీల్దార్ జయంత్ కుమార్, మాజీ ఎంపిపి ఎలుసాని మోహన్ యాదవ్, మాజీ సెస్ డైరెక్టర్ కుంభాల మల్లారెడ్డి, ఉపసర్పంచ్ గోగూరి ప్రదీప్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కె రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవేందర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూర్ణచంద్రరావు, బాబు, జంకె జనార్ధన్ రెడ్డి, శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల పై వేధింపులను అరికట్టాలి

## చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ త్రివేణి



ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): సమాజంలో పిల్లలపై వేధింపులను అరికట్టాలని, ప్రతి ఒక్కరూ ఆ దిశగా కృషి చేయాలని చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కో-ఆర్డినేటర్ త్రివేణి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిపిటి, కోమల్ వీడియోస్‌ల ద్వారా పిల్లలపై వేదింపులు ఎలా అరికట్టాలో తెలిపారు. సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్ అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ -1098 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. కొంత మంది పిల్లల అమాయకత్వాన్ని అసరా చేసుకొని అఘాత్యలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా అపరిచి వ్యక్తులు కనిపిస్తే 100 కి ఫోన్ చేయాలని సూచించారు. పిల్లలపై వేధింపులు, బాల కార్మికులు, బాల్య వివాహాలు జరిగిన సమాచారం అందితే వాటిని నిలువరించడంతో పాటు తక్షణమే సమాచారం అందించాలని ఆమె సూచించారు.

# గూగులమ్మ బోనాల పోస్టర్ ఆవిష్కరణ



కోనరావుపేట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో ఐటిఫ్ సంస్థ ఆధ్వర్యంలో 'యూట్యూబ్ తల్లికి గూగులమ్మ బోనాలు బద్ది పోచమ్మ తల్లికి' పేరిట రూపొందించిన వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా యూట్యూబ్ ఛానళ్ల యజమానులు, కళాకారులు కలిసి ఏర్పాటు చేసిన ఐటిఫ్ సంస్థ ఆధ్వర్యంలో కళాకారులను ప్రపంచానికి పరిచయం చేసిన యూ ట్యూబ్ తల్లికి గూగులమ్మ బోనాలు అనే పేరిట వేములవాడ బద్ది పోచమ్మ తల్లికి ఈ నెల 5వ తేదీన బోనాల జాతర నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట ఎంపిటిసి సభ్యులు నరసింహాచారి, సంస్థ నాయకులు దెబ్బ ప్రశాంత్, చెప్యాల సంతోష్, దుర్గం మహేష్, మాందాల శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పొలంలో జారిపడి రైతు మృతి



ఇల్లందకుంట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్):మండలంలో లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన బద్దిపడగ నారాయణరెడ్డి (64) అనే రైతు పొలంలో జారి పడి మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి.. వ్యవసాయ పనుల కోసం గురువారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో ఇంటి నుంచి వెళ్లిన నారాయణరెడ్డి కాలు జారి పొలంలో పడిపోయి మరణించారు. ఇంటి నుంచి వెళ్లిన ఆయన తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతికిన కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లే సరికి వరిపొలంలో బొక్కబోర్ల పడి మరణించి కనిపించారు. పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి కాలుజారి పొలం నీటి బురదలో పడడంతో ఊపిరి ఆడక చనిపోయినట్లు మృతుని కుమారుడు రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## డాక్టర్ తులసిదాస్



ఇల్లందకుంట, ఫిబ్రవరి03(మనంన్యూస్): కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి డాక్టర్ తులసిదాస్ అన్నారు.మండలంలోని సిరిసేడు గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ తులసిదాస్ సందర్శించి రికార్డులను పరిశీలించారు.130 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేసుకున్నారని తెలిపారు.

# జోరుగా అక్రమ నిర్మాణాలు

## - అనుమతులు అక్కర్లేదు.. అమ్యామ్యాలిస్తే సరి

## - అధికారుల తీరుపై సర్వత్రా నిరసన



కొత్తపల్లి ,ఫిబ్రవరి 3 ( మనం న్యూస్):కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి మండలంలోని కమాన్ పూర్ ఇందిరమ్మ కాలనీ పరిధిలోని 116సర్వే నంబర్ లో ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలను తోసిరాజని అక్రమంగా నిర్మాణాలు సాగిస్తోన్నప్పటికీ సంబంధిత గ్రామపంచాయితీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తోండడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు, సిబ్బందికి మామూళ్లు అందిస్తోన్న పలువురు అక్రమ కట్టడాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కారణంగానే అక్రమ నిర్మాణాలు నిరాటంకంగా సాగుతోన్నప్పటికీ ఏ ఒక్కరూ వాటి వైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. పలువురు గ్రామపంచాయితీ సిబ్బంది దగ్గరుండి నిర్మాణ పనులను పూర్తి చేయిస్తున్నారని పలువురు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### నిరుపేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూంలు అందించాలి

ఇల్లందకుంట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): నిరుపేదలకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూంలు అందించాలని కోరుతూ సిపిఎం జమ్మికుంట జోన్ కమిటీ సభ్యులు తిప్పరబోయిన శ్రీకాంత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ మాధవికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పేదలందరికీ డబల్ బెడ్ రూంలు అందిస్తామని, ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీలిచ్చిన కెసిఆర్ పరభుత్వం తొమ్మిదేళ్ల పూర్తయినప్పటికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించేలా శాసనసభ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలందరినీ కలుపుకుని సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొత్తూరి మల్లయ్య, టి.నవీన్, టి.వేణు, ఎం.తిరుపతి, ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న కొండూరు రవీందర్ రావు



గంభీరావుపేట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామ శివారులో శుక్రవారం నిర్వహించిన హజరత్ మీరా శేకాద్రి దర్గా ఉత్సవాల్లో నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు రాజు, రాజేందర్, వెంకటి, ఎగదండి స్వామి, రాజు, శ్రీనివాస్, దర్గా పూజారి అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## అంజలి గ్రూప్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్‌గా గణేష్



కోరుట్ల, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): అంజలి గ్రూప్ ఫౌండేషన్ జగిత్యాల జిల్లా కోరుట్ల కో-ఆర్డినేటర్ గా కటుకం గణేష్ ను నియమిస్తున్నట్లు గ్రూప్ ఫౌం డర్ కామిశెట్టి రాజు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, పట్టణ అభివృద్ధి, సమాజ హితం కోసం ఆవిర్భవించిన అంజలి గ్రూప్ ఫౌండేషన్ నిర్వహించబోయే కార్యక్రమాలు మరింత వేగంగా విజయవంతం చేయడానికి సీనియర్ రిపోర్టర్, సామాజిక వేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ ను కోరుట్ల కోఆర్డినేటర్ గా నియమిస్తున్నట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో కమిటీల నిర్మాణం చేయవలసిందిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాపెల్లి కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ కోఆర్డినేటర్ పసుల రవికుమార్ లు కోరారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ఎన్నం కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కటుకం గణేష్‌ను కోరుట్ల కోఆర్డినేటర్ గా నియమించడం పట్ల మార్గదర్శి యూత్ నాయకులు సాగర్, యూత్ నాయకులు సనావుద్దీన్, జాల వినోద్, క్యాతం సుజన్, అలీ, బాణాల శ్రీధర్, రాజశేఖర్ తదితరులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## అర్కండ్లలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్



శంకరపట్నం, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): శంకరపట్నం మండలం అర్కండ్ల గ్రామానికి చెందిన చింతరెడ్డి మధుకర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి మంజువాణి, వ్యవసాయాధికారి ఆర్.శ్రీనివాస్, ధర్మారం సర్పంచ్ రవి, వ్యవసాయ విస్తరణాధికారి లక్ష్మీ ప్రసూన, గ్రామ రైతు బంధు కో- ఆర్డినేటర్ కోటయ్య, రైతులు మోతే ఎల్లారెడ్డి, వంగల గాల్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ఏకాగ్రత కోసం

# మధ్యాహ్న భోజన ఏర్పాటు

## నాస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు



గంభీరావుపేట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు చదువుపై ఏకాగ్రత సాధించాలనే లక్ష్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేసినట్లు నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకోవాలని లక్ష్యం ఉన్నప్పటికీ వివిధ గ్రామాల నుండి ఇక్కడికి వచ్చే విద్యార్థులు భోజన విరామ సమయంలో చాలామంది విద్యార్థులు ఇంటికి వెళ్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ తన దృష్టికి తీసుకురావడంతో ఒక చక్కటి కార్యక్రమం చేపట్టాలని లక్ష్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని రవీందర్‌రావు కోరారు. కళాశాల విద్యార్థులకు కొంతమేర వసతి ఏర్పాట్లు కల్పిస్తున్నప్పటికీ త్వరలోనే పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలో 10వ తరగతి చదవాలంటే ఎక్కడికో దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే వారమని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. మండల కేంద్రంలో కేజీ టు పీజీ వరకు ఒకే దగ్గర చదువుకునే అవకాశం మంచి మనసున్న నాయకులు మంత్రి కేటీఆర్ చొరవతోనే ఇక్కడ సహకారమైందన్నారు. మంచి విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ 1000 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి పదవ తరగతి ఉన్న గురుకులాలను ఇంటర్మీడియట్ స్థాయి వరకు పెంచడంతోపాటు నేడు అవే గురుకులాలను ప్రభుత్వం డిగ్రీ స్థాయి కి పెంచే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎక్కడా లేని విధంగా కేజీ టు పీజీ క్యాంపస్ సముదాయంలో అన్ని వసతులు విద్యా ప్రమాణాలతో కూడిన లైబ్రరీ స్టడీ సర్కిల్ పీజీ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి విద్యా ప్రమాణాలు పెంపొందించుకుని పోటీ ప్రపంచాన్ని ఎదుర్కునే విధంగా కష్టపడి చదవాలని కోరారు. విద్యార్థుల భోజన ఏర్పాట్లకు కావలసిన ప్లేట్లు గ్లాసులు వడ్డించే సామాగ్రిని నూతనంగా ఎన్నికైన సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ నాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు రాజు, వెంకట్, సురేష్, ఎగదండి స్వామి, శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా సాగుతోన్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు చేపట్టాలి

### డిఇవోకు ఎబివిపి వినతిపత్రం



ఇల్లంతకుంట, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోన్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు చేపట్టాలని కోరుతూ ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్, జిల్లా కన్వీనర్ అక్కెం నాగరాజు ఆధ్వర్యంలో డిఇవోకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేటలోని విజ్ఞాన్ పాఠశాల బస్సు ప్రమాదం జరిగిన విషయంలో పాఠశాల యాజమాన్యంతో పాటు సంబంధిత ఆర్టీఏ అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. వాహనాల ఫిట్ నెస్‌ను పరీక్షించకుండా సంబంధిత రవాణా శాఖ అధికారులు కళ్లు మూసుకుని పర్మిషన్లు ఇస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి పాఠశాలలపై తక్షణమే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

కోరుట్ల, ఫిబ్రవరి 3 (మనం న్యూస్ ): నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వినియోగించినట్లయితే కఠిన చర్యలు తప్పవని కోరుట్ల మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ హెచ్చరించారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా దుకాణాలు, ఇతర షాపులను మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి వారి వద్ద నుంచి ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకుని జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా గజానన్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను ప్రజలు వినియోగించకూడదన్నారు. ప్లాస్టిక్ సంచుల స్థానంలో బట్ట సంచుల వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్‌లో వినూత్న ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు ప్రశంసలు



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 3, (మనం న్యూస్): సైన్స్ ప్రయోగాలు, ప్రాజెక్టుల్లో వినూత్న ఆవిష్కరణలు చేసిన సిరిసిల్ల కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు సిహెచ్. చక్రధర్, సిహెచ్.రుతికలకు ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.పరబ్రహ్మమూర్తి 1500 రూపాయలు నగదు పారితోషకం అందించి, అభినందించారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి, బడిలో వినూత్నమైన కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. శాస్త్రీయ వైఖరులు పెంపొందించడానికి వినూత్న ఆవిష్కరణ కోసం విద్యార్థుల్లో 30 మందిని ఎంపిక చేసి, జూనియర్ సైంటిస్టులుగా వారికి శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. వారిలో ఈ ఇద్దరు విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచారని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని పాఠశాలలోని మిగతా విద్యార్థులు వినూత్న ఆవిష్కరణ చేయాలని, తద్వారా పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు శంకర్ గౌడ్, సరిత, శ్రీహరిలు పాల్గొన్నారు.

## ఘనంగా వొడితెల ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు



సైదాపూర్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్ ): సైదాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం, యువజన, సోషల్ మీడియా, సతీశ్ అన్న అభిమాన సంఘం ఆధ్వర్యంలో వొడితెల ఇంద్రనీల్ బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు దూల సురేష్ ,సోషల్ మీడియా మండల కన్వీనర్ ముత్యాల అఖిల్ రెడ్డి, అభిమాన సంఘ కన్వీనర్ తాలపల్లి నరేష్, మండల యూత్ నాయకులు పోతిరెడ్డి హరీష్ , సైదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు అశోక్, బోనగిరి అనిల్ , అభిమాన సంఘము కో- కన్వీనర్ సుద్దాల నర్సింగ్, మామిడి సురేష్, అందే రాజు , అరుణ్ రెడ్డి , పాడిశెట్టి రమేష్ , యశ్వంత్, హరీష్ తదిరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై అవగాహన




తిమ్మాపూర్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై అవగా హన కార్యక్రమంతో పాటు ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ అగ్రికల్చర్ డ్రోన్ ప్రాజెక్ట్‌లో భాగంగా మొగిలిపాలెం గ్రామంలో 25 ఎకరాలలో డ్రోన్ యంత్రం ద్వార నానో యూరియా పిచికారి పై ప్రదర్శన నిర్వహించినట్లు, వ్యవసాయంలో డ్రోన్ వాడకం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు విజయ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మోరపెల్లి సుస్మిత-రమణారెడ్డి, మండల రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ సాయిల్ల కొమురయ్య, గ్రామ రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ మొరపెలి రాజిరెడ్డి, మండల వ్యవ సాయ అధికారి సురేందర్, సునీల్, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్,స్వామి,రఘు, అర్చన, స్నేహ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్ )ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామా నికి చెందిన జన్నె భద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్, వారి కుటుంబాన్ని శుక్రవారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా భద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి యువజన విభాగం నాయకులు అంబాల రాజు, ద్రావిడ కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్, నాయకులు గంగారపు తిరుపతి, అంబాల సాయిలు, అంబాల చంద్రయ్య, అంబాల బిక్షపతి పాల్గొన్నారు.

## యువతను పక్కదారి పట్టిస్తోన్న కెసిఆర్

### సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి




శంకరపట్నం, ఫిబ్రవరి 3 (మనం న్యూస్)ః రాష్ట్రంలోని యువతను కెసిఆర్ మోసంతో పక్క దారి పట్టిస్తూ, ఓట్లు దం డుకుంటున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకట స్వామి మండిపడ్డారు. శుక్రవారం మండల కేం ద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నియామకాలు అనే నినాదంతో పోరాటం చేసి తెలంగాణ సాధించుకుంటే ఇంతవరకు యువతకు ఉద్యోగాలు లేవు, ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. తెలంగాణలో యువతకు ఉద్యోగాలు లేవు, రెండు సార్లు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ యువతకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. యువతకు నిరుద్యోగ భృతి అందిస్తామని నేటికీ అందించలేదని, రైతులకు రుణమాఫీ చేయడంలేదని, అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు అందించడం లేదని, ఆసరాపెన్షన్, వికలాంగుల పెన్షన్లు కూడా అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల జయంత్ కుమార్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు శుక్రవారం మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి ప్రెస్ క్లబ్ సభ్యులు పూల మొక్కను అందించి, ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిష్పక్షపా తంగా వ్యవహరించాలని జర్నలిస్టులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పరకాల ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షులు అతికం రఘువీర్, సహాయ కార్యదర్శి రాపల్లి భాస్కర్, కోశాధికారి కాయితి మహేందర్, సీనియర్ జర్నలిస్టులు తడుక విశ్వనాథం, మేడి కిషన్, ఆసరి మహేష్, కార్యవర్గ సభ్యులు అహ్మద్ అన్సారీ అలీ, జాన దయానంద్, దాసరి శిరీష, నాయిని బాబు, జక్కని రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఙ

## ఆయిల్ పామ్ పంట సాగును ప్రారంభించిన ఎంపిపి



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం పెద్దంపల్లి గ్రామానికి చెందిన మండ వెంకటరాజ్యానికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఎంపిపి దొడ్డే మమత, పిఎసిఎస్ చైర్మన్ సంపత్‌లు ఆయిల్ ఫామ్ చెట్లను నాటి సాగును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతు సోదరులు ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని, సాగు కోసం ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ ఐలయ్య, విస్తరణ అధికారి లక్ష్మణ్, జగ్గయ్యపల్లి సర్పంచ్ వంశీధర్, పెద్దంపల్లి సర్పంచ్ దొడ్డే రామరాజు అన్నపూర్ణ, మాచనపల్లి సర్పంచ్ బొజ్జం కల్పన తిరుపతి రెడ్డి, మాచినపల్లి ఎంపిటిసి సభ్యులు పోల్సాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్‌ల పంపిణీ



హుజూరాబాద్ రూరల్, ఫిబ్రవరి 03,(మనం న్యూ స్) : మండలం లో ని సింగాపూర్ గ్రా మంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల లోని వి ద్యార్థులకు శుక్రవా రం హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబు కుమారుడు వొడితెల ఇంద్ర నీల్ బాబు జన్మదినం సందర్భంగా సర్పంచ్ మంద మంజుల సమ్మి రెడ్డి నోటుబుక్‌లను పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ కార్యదర్శి రాజేష్, హెచ్‌ఎం రమా, భాగ్యరేఖ, సురేష్, మురళీకృష్ణ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## గ్రామసెస్ ప్రతినిధుల ఎన్నిక



కోనరావుపేట ఫిబ్రవరి 03(మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేటమండలం ధర్మారం గ్రామ సెస్ ప్రతినిధులుగా కొమ్ముఎల్లయ్య,బాపురెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సర్పంచ్ గున్నాల అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్,సెస్ ఎ ఈ పొట్లపల్లి గోపాల్‌రావు,సిద్ధంశెట్టి శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు జన్మదిన వేడుకలు



కోనరావు పేట, పిబ్రవరి 03(మనం న్యూస్): రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావు పేట మండలకేంద్రంలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాల యంలో వేములవాడ ఎమ్మెల్యే రమేష్ బాబు వేడుకలను జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణరాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. వెంకట్రావుపేట గ్రామ సర్పంచ్ మంతెన సంతోష్ గ్రామంలో 100 మంది వృధ్దులకు ,మహిళలకు దోతులు,చీరలను పంచిపెట్టారు.రమేష్‌బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ ,వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ మిర్యాలప్రభాకర్ రావు,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షులు గోగు ప్రతాప్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోపు పర్శరాములు, సింగిల్ విండో డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మే స్థితిలో ప్రజలు లేరు



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 03,(మనం న్యూ స్) : బీఆర్ఎస్ ప్రభు త్వా న్ని నమ్మే స్థితిలో ప్రజలు లేరని బీజేపీ అసెంబ్లీ కన్వీ నర్ గౌతంరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో పట్టణ కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటి వరకు సీసీ రోడ్ల నిర్మాణం జరగలేదని, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు. కోతుల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పటి వరకు కార్డు మంజూరు కాలేదన్నారు. ఉప ఎన్నిక వేళ కేసీఆర్ ఆటో నగర్ పేరిటా దొంగ పట్టాలను ఇచ్చారని దుయ్యబట్టారు. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తెలియజేయాలన్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, అధికార ప్రతినిధులు ముత్యంరావు, జెల్ల సుధాకర్, బీజేపీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకట్‌రెడ్డి, నాయకులు దేవేందర్‌రావు, అనురాగ రోహిత్, రావుల వేణు, తూర్పాటి రాజు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్



మంథని,ఫిబ్రవరి 03 మనం న్యూస్ : మంథని మండలంలోని అడవిసోమన్‌పల్లి గ్రామానికి చెందని పెద్ది మల్లయ్య ఇటీవల మరణిoచగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాని ఆస్తులు, పాస్ పోర్ట్‌ను వెంటనే సీజ్ చేయాలి

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 3 (మనం న్యూస్): అదాని సంస్థలు పతనావస్థకు చేరువలో ఉన్న నేపథ్యంలో ఆయన ఆస్తులు, పాస్‌పోర్టును కేంద్ర ప్రభుత్వం తక్షణమే సీజ్ చేయాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంత జరుగుతున్నా ఆదాని మిత్రులు ప్రధాని మోడీ, అమిత్ షా నోరు మెదపకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందన్నారు. ఇప్పటికే డో జోన్స్ సహా పలు సంస్థలు అదాని కంపెనీని బ్లాక్ చేస్తున్నాయని తెలిపారు. అదాని నష్టపోవడమంటే, కేవలం అతని సంపద ఆవిరికావడం, షేర్ హోల్డర్ల కష్టాలు మాత్రమే కాదని, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక రంగాలు అదానితో ముడిపడి ఉన్నాయన్నారు. దేశంలో పోర్టులు, ఎయిర్ పోర్టులు మేజర్ భాగస్వామ్యం అదానిదేనని, బొగ్గు నుంచి సోలార్ పవర్ వరకు ఆదాని కంపెనీలకు కట్టబెట్టిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని జోజిరెడ్డి ఎద్దేవా చేశారు. సత్యం కంప్యూటర్స్ మాదిరి కుప్పకూలితే దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడుతుందని అంబటి జోజిరెడ్డి హెచ్చరించారు. రోజురోజుకీ భారత గౌరవాన్ని మంట కలుపుతుంటే కేంద్ర ప్రభుత్వంలో ఉలుకూపలుకు ఎందుకూ లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్నేహన్ని పక్కన పెట్టి మోడీ, అమిత్ షా ఆదాని కంపెనీల పై చట్ట ప్రకారం




చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ బి జనరల్ సెక్రటరీ గవ్వ వంశీధర్ రెడ్డి, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ చొప్పదండి కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, నియోజకవర్గ కన్వీనర్ హసీఫ్ హబీబ్, సభ్యులు బి.లింగమూర్తి , శ్రీరాముల కిషన్ బాబు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### గర్రెపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు మధుకర్‌రెడ్డి



సుల్తానాబాద్, ఫిబ్రవరి 03 మనం న్యూస్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి గర్రెపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు మధుకర్ రెడ్డి కోరారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్‌లో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీడీవో శశికళ,సర్పంచ్ మూల స్వరూప, మండల ప్రత్యేక అధికారి నారాయణ సందర్శించినారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు అనిత,సూపర్‌వైజర్ వెంకట్‌రెడ్డి ,ఏఎన్ఎంలు అరుణ, రాజేశ్వరి,భారతి,ఆప్తాలమిక్,కందారపు అఖిలేశ్వరి, డిఈవో శ్రీలత, కార్యదర్శి కనకరాజు,ఆశలు మమత, సరస్వతి, రాజేశ్వరి,శోభ,సునీత పాల్గొన్నారు.

## పోతారం లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు కేటాయించాలి

### మాజీ జడ్పీటీసీ మూల సరోజన



మంథని,ఫిబ్రవరి 03 మనం న్యూస్ : ఈనెల 6వ తేదీన తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో మంథని మండంలోని పోతారం లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు కేటాయించాలి మాజీ జెడ్పిటిసి మూల సరోజన తెలిపారు. గతంలో 320 కోట్ల రూపాయలతో ఎస్టిమేషన్లు వేసిన కూడా దీని కంటే తర్వాత వేసిన చెన్నూర్ కు నిధులు కేటాయించారని అన్నారు. మంథని టేలండ్ ప్రాంతం కాబట్టి దాదాపు 30,000 వేల ఎకరాల భూమి నీళ్లు లేక బీడుగా మారిందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రవేశ పెట్టే బడ్జెట్ లో పోతారం లిఫ్టుకు నిధులు కేటాయించాలని మంథని ప్రాంత రైతు బిడ్డగా ప్రభుత్వంను కోరుతున్నామని అన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ దుద్దిల్ల శ్రీధర్‌బాబు

- ఎన్ఆర్ఈజీఎస్ పథకం తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం

- నిధుల వరద కురిపించిన నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు


-మంథని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్



మంథని,ఫిబ్రవరి 03 మనం న్యూస్ : మంథని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్,మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలోనే మంథని నిధుల వరద కురిపించిన నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని మంథని నియోజకవర్గంలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అని అన్నారు. నిధుల గురించి మాట్లాడేటప్పుడు ఆ రోజుల్లో ఉన్న ప్రతిపక్ష నాయకులు మంథని నియోజకవర్గానికి నిధులు మళ్లింపు పైకోర్టుకు వెళ్లిన పరిస్థితులను గుర్తుంచుకోవాలన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధులు అనేటివి కేంద్ర ప్రభుత్వం నిధులని మహాత్మాగాంధీ ఎన్ఆర్ఈజీఎస్ పథకం తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఏ నియోజకవర్గంలోనైనా ఎమ్మెల్యే ప్రతిపాదనలపై నుండే నియోజకవర్గానికి నిధులు మంజూరు ఆవుతాయని అన్నారు. ఎనర్జీస్ నిధులు కావాలని మంత్రికి గత రెండు నెలల క్రితమే ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 12 కోట్ల రూ.ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెనువెంటనే అన్ని గ్రామాల నుంచి ప్రపోజల్ తయారుచేసి మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నదని అన్ని మేమే తెచ్చామని బిఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం సరికాదని వారు చెప్పిన మాటలు వాస్తవాలు కాదని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. అలాగే మంథని నియోజకవర్గంలో ప్రోటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యేకు ఒక్క కార్యక్రమానికి కూడ కనీసం ఆహ్వానం పంపడం లేదని ఈ సందర్భంగా తెలిపారు. బగుళ్ళ గుట్ట,ఖమ్మంపల్లి సదరిల్లి,రామగిరి కిల్లా,ప్రతాప్ గిరి గుట్ట చాలా దేవాలయాలను అభివృద్ధి కొరకు గత చాలాసార్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి,రాష్ట్రమంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి రోడ్డు,ఇతర విషయాల నిధుల గురించి తెలపడం జరిగిందన్నారు. ఎర్రబెల్లి దయాకర్‌ను కూడా బాగుల గుట్ట వరకు రోడ్డు మంజూరుచేయాలని ప్రపోజల్ కూడా పంపడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు విడుదలైన నిధులను మేమే తీసుకువచ్చామని చెప్పిన బీఆర్ఎస్ నాయకులు వాటికి సంబంధించిన ప్రపోజలను చూపెట్టాలన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అభివృద్ధి పనులకు పంపించిన ప్రపోజల్లు మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్నాయని ఎవరైనా వచ్చి చూసుకోవచ్చన్నారు. అభివృద్ధి కోసం అసెంబ్లీలో మాట్లాడేది ఎమ్మెల్యే అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని బహుజన వాదంతో మరోసారి ఎమ్మెల్యే కావాలని ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్న బిఆర్ఎస్ నాయకులను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బహుజనులంతా శ్రీధర్‌బాబు వెంటే ఉన్నారని కాబట్టే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని ఈ సందర్భంగా తెలిపారు. అనవసరపు విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుడదుల వెంకన్న,ఎరుకల ప్రవీణ్,వేల్పుల రాజు,రాం రాజశేఖర్,దోనగొర్ల శ్రీనివాస్,నాగుల రాజయ్య, ఎరుకల మధు,అక్కపాక సదయ్య పాల్గొన్నారు.

# దర్శకులు కే విశ్వనాథ్ మృతి పట్ల మంత్రి కొప్పుల సంతాపం

ధర్మపురి,ఫిబ్రవరి 03 మనం న్యూస్ : ప్రముఖ కళాతపస్వీ కే.విశ్వనాథ్ మృతిపట్ల ధర్మపురి శాసనసభ్యులు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంతాపం వ్యక్తం చేశారు. తెలుగు చిత్రపరిశ్రమకు ఆయన లేనిలోటు తీర్చలేనిదన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెలుగు సంస్కృతి,సంప్రదాయాలు ఉట్టి పడేలా,సంగీత సాహిత్యాలు ఇతివృత్తంగా ఆయన అందించిన సినిమాలు అత్యంత ఉత్తమమైనవి మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. దర్శకులు విశ్వనాథ్ సినిమాలతో తెలుగు సినిమా ఖ్యాతి ప్రపంచస్థాయికి వెళ్లిందని చెప్పారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అనేక పురస్కారాలు పొంది తెలుగువారి గొప్పతనాన్ని దశదిశలా చాటారని తెలిపారు. సినిమా రంగానికి ఆయన



చేసిన కృషికి పద్మశ్రీ,దాదాసాహెబ్ ఫాల్కే,రఘుపతి వెంకయ్య,ఐదు జాతీయ,ఐదు నంది, పది ఫిల్మ్‌ఫేర్ అవార్డులతో పాటు ఎన్నో ప్రతిష్ఠాత్మక పురస్కారాలు ఆయనను వరించాయని పేర్కొన్నారు. ఆయన మరణం సినీ ప్రేక్షకులు, చిత్రపరిశ్రమకు, కళారంగానికి తీరని లోటన్నారు. సినిమా ఉన్నంత కాలం ఆయన జనంతో ఉంటారని,ఆయన తీసిన సినిమాలు ఈ సమాజాన్ని ఎప్పటికి చైతన్య పరుస్తునే ఉంటాయని తెలిపారు.

ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని ప్రార్థించారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు.

# అర్హులైన పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలి




**- ప్రజాసంఘాల డిమాండ్**

**- తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు**

మంథని,ఫిబ్రవరి 03 మనం న్యూస్ : తెలంగాణ ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అర్హులైన పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మంథని తహసీల్దార్ కార్యాలయంను శుక్రవారం ప్రజాసంఘాల నాయకులు ముట్టడి నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ బండి ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ మంథని పట్టణంలో అనేకమంది పేదలు ఇంటి స్థలాలు లేక స్థలముండి ఇల్లు లేక కిరాయికి ఉంటూ అద్దె డబ్బులు చెల్లించలేక అప్పుల బాధతో కుటుంబాలు చిన్నాభిన్నమైతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు.సీఎం కేసీఆర్ పేదోడి సొంతింటి కల సహకారం చేస్తామని పలకడమే తప్ప మంథని నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవారికి కూడా ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వలేదన్నారు. ఈ మధ్యకాలంలో మంథనిలో ప్రారంభించిన డబుల్‌బెడ్ రూమ్ లబ్ధిదారుల్లో ఏ ఒక్క ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,మున్సిపల్ కార్మికుల గాని ఇనుప రేకులు పాతబడిన సామాన్లు ఏరుకునే అటువంటి పేదవారుగానీ,గుట్ట కెళ్లి కట్టెలు కొట్టుకొని పొట్ట గడుపుకునే ఏ ఒక్క పేదవారికి కూడా డబుల్‌బెడ్ రూమ్ కేటాయించకపోవడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా అర్హులైన పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు,అధికారులు పేదవారికి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని లేని యెడల రానున్న ఎన్నికల్లో లబ్ధిదారులతో నాయకులను నిలదీస్తామని ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల సాగర్,బందెల రాజకుమార్,ఏల్పుల సురేష్,బావు రవి,లబ్దిదారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల పత్రాలను అందజేసిన ఎపిఏజిఎం



రామగిరి,ఫిబ్రవరి 03 మనం న్యూస్ : ఏపిఏ ఏరియాలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్ వాలిడేషన్ అయిన ఉద్యోగుల డిపెండెంట్‌లకు అయిదు గురికి జిఎం ఎపిఎ కె.వెంకటేశ్వర్లు శుక్రవారం జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. వీరిలో నలుగురు మగవారికి ఏఎల్పిలోను ,ఒక మహిళకు ఆర్జీ-3 కి పోస్టింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. జిఎం మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని,క్రమశిక్షణ,రక్షణతో పనిచేసి ముందు ముందు మంచి పదోన్నతులు సాధించి,మీరు మీతో పాటు సంస్థ అభివృద్ధి కి తోడ్పడాలని,సులువైన పనుల కోసం ప్రయత్నించక చెప్పిన పనిచేసి కంపెనీ పదికాలాలు నిలిచేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికె ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య, ఎస్ఓటు జిఎం డి.బైద్య,ఏరియా ఇంజనీర్ సీతారామం,డిజియం ఐఇడి చంద్రశేఖర్,యస్ఁయస్ఓ లక్ష్మీనారాయణ, డివైపియం మారుతి,సీనియర్ పిఓడి.నాగేశ్వరరావు ,సీనియర్ అసిస్టెంట్ కళ్యాణం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్‌గా తిరుపతి



చిగురుమామిడి,ఫిబ్రవరి 03,(మనం న్యూస్) : రైతు సమన్య సమితి మండల కోఆర్డినేటర్‌గా పెనుకుల తిరుపతి శుక్రవారం బాద్యతలు స్వీకరించారు. తన ఎన్నికకు సహకరించిన మంత్రి గంగుల కమాలాకర్‌కు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు, ఎంపీపీ కొత్త వినీత



శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో రంజిత్‌రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సభ్యులు సాంబార్ కొమురయ్య, బీఆర్ఎస్ పార్టీ మండలాద్యక్షుడు మామిడి అంజయ్య, మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, మండల ఆర్గనైజర్ సెక్రటరి ముక్కెర సదానందం, కాశవేణి రాజు, నరసింహచారి తదితరులు

# ఘనంగా ఇంద్రనీల్ బాబు జన్మదిన వేడుకలు

చిగురుమామిడి,ఫిబ్రవరి 03,(మనం న్యూస్) : మాజీ రాజ్య సభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు మనుమడు, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌బాబు కుమారుడు ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు హుజూరాబాద్ మండంలోని సింగాపూర్‌లోని క్యాంప్ కార్యాలయంలో జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకొని ఇంద్రనీల్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 03,(మనం న్యూస్) : మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులోని దమ్మక్కపేటలో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులోని ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండల్‌రెడ్డి, కమిషర్ సమ్మయ్య, వైస్‌చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, మెడికల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆశవర్కర్లు తదితరులు ఉన్నారు.

# నిరుపేదలకు భూములను కేటాయించాలి



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 03,(మనం న్యూస్) : నిరుపేదల కు ప్రభుత్వ భూమిని కేటాయించడం లేదా డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాల ని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గీట్ల ముకుందరెడ్డి అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ప్రజా సంఘాల ఐక్య వేదిక (సీఐటీయూ, ఏఐడిడబ్ల్యూ, డివైఎఫ్ఐ) ఆద్వర్యంలో ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత సథలం ఉన్న అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ నేటికి నేరవేర్చలేదన్నారు. ఇంటి సహాయాన్ని రూ. 7 లక్షలకు పెంచాలన్నారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు నిర్మించుకున్న పేదలందరికి ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇవ్వాలని కోరారు. ఈ నెల 9న హైద్రాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ నిరసనలో నాయకులు కుదిరే రమేష్, గుండేటి వాసుదేవ్, చెలుపూరి రాములు, తూముల కుమార్, ఎండీ అజ్జు, ప్రతాప శ్రీనివసా, కొంకట చంద్రయ్య, రామయ్య, లింగాల సంపత్, రాచపల్లి రఘు, కొమ్ముల రవి, తంగేళ్ల రమేష్ తదితరులు ఉన్నారు.

# ఫిబ్రవరి 6 నుండి పీర్ పహాడ్ బాబా ఉర్సు ఉత్సవాలు



రామగిరి,ఫిబ్రవరి 03 మనం న్యూస్ : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట్ గ్రామంలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే పీర్ పహాడ్ బాబా ఉర్సు ఉత్సవాలు ఫిబ్రవరి 6 నుండి నిర్వహించనున్నాట్లు దర్గాముజావర్ ఎండీ సాబీర్,ఎండీ ఇమ్రాన్,ఎండీ సాజిద్,అక్రమ్ లు తెలిపారు. మండలంలోని బేగంపేట్ గ్రామ పరిధిలోని పీర్ పహాడ్ గుట్ట వద్ద 6న సోమవారం రాత్రి గంధం (సందల్),7న మంగళవారం జాతర జరపబడునని పేర్కొన్నారు.

# లక్ష్య సాధనపై స్పష్టత ఉండాలి



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 03,(మనం న్యూ స్) : విద్యార్థులు తమ ఎంచుకున్న లక్ష్యంపై స్పష్టమై స్పష్టత ఉండాలని టాస్క్ ట్రైనర్ గాడిపెల్లి ఓంప్రకాష్ అన్నారు. మం డలంలోని సింగాపూర్ గ్రా మంలోని విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో టాస్క్ టీఏఎస్ సంస్థ ద్వారా విద్యార్థులకు ఉద్యోగ సాధనపై శిక్షణ జరుగుతోంది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకునేందుకు నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవా లన్నారు. సమయ పాలన, సృజనాత్మకత, కంప్యూటర్ వాడకం వంటి అంశాల పట్ల పరిజ్ఞానా న్ని పెంపొందించుకోవాలన్నారు. ఆదర్శవంతమైన వ్యక్తుల నుంచి ప్రేరణ, స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కోమాకుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వివిఎన్ హనుమకుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారిగా పనిచేయడం పోలీసు ప్రధాన లక్ష్యం

### రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ




గోదావరిఖని, ఫిబ్రవరి 03(మనం న్యూస్): ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తూ వారి మన్ననలు పొందడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. శుక్రవారం గోదావరికని 2టౌన్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రతి రోజుపోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులతో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. ఆన్‌లైన్ వినియోగించు విధానంపై అందరికి అవగాహన ఉండాలని టీఎస్ కాప్స్ ఆన్‌లైన్లో కేసుల వివరాలు నమోదు చేయడం మొదలగు విషయాల గురించి తెలుసుకున్నారు. బ్లూకోట్స్,పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని డయల్ 100కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పిందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను న్యాయం చేయాలని వివరించారు. పాల నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు వారిని తనిఖీ చేయాలని, ప్రతి పెండింగ్ కేసును త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం,ఇంగ్లిష్టిగేషన్ క్వాలిటీ పెంచడం కోసం నూతన డిజిపి ఆధ్వర్యంలో ట్రైనింగ్,ఆధునాతన ఎక్విమెంట్స్ అధికారులకి ఇప్పించడానికి ఒక మంచి ఉద్దేశ్యంతో పనిచేస్తున్నారు. నూతన ఆవిష్కరణలను క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు చేరే విధంగా ఒక బాధ్యతగా తీసుకొని పనిచేయడం జరుగుతుం దన్నారు. సింగరేణి ఓసిపీ-03వ్యూపాయింట్,సిఎచ్‌పిలను సందర్శించి సింగరేణి అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుందిళ్లలోని లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని సంద ర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్, సీఐలు వేణుగోపాల్,ఎస్సైలు శ్యాంపటేల్, కళాధర్, కమాన్‌పూర్ ఎస్సై ముస్తాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి సెక్యూరిటి అధికారి వీరారెడ్డికి ఆత్మీయ సన్మానం



గోదావరిఖని, ఫిబ్రవరి 03(మనం న్యూస్): సింగరేణిలో ఆర్జీవన్ సీనియర్ సెక్యూరిటీ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం వీరారెడ్డి కొత్తగూడెంలో సింగరేణి బెస్ట్ ఆఫీసర్‌గా అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్జీవన్ జీఎం ఆఫీస్‌లో వీరారెడ్డిని పలు సంఘాల బాధ్యులు ఆత్మీయ సన్మానం చేసి ఇండోర్ ప్లాంట్‌ను బహూక రించారు.వీరారెడ్డి సింగరేణిలో గత 35 ఏళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ గతంలో సింగరేణిలో జరిగిన అండర్‌గ్రౌండ్ గని ప్రమాదంలో రెస్క్యూటీం ద్వారా ప్రమాదానికి గురైన కార్మికులను బయటికి తీసే క్రమంలో ప్రశంసనీయమైన పాత్ర పోషించారన్నారు. ఈమధ్యకాలంలో గోదావరినది వరదల లో చిక్కుకున్న వారిని రక్షించే 6కమంలో చురుకైన పాత్ర పోషించిన వీరారెడ్డిని సన్మానించడం అభినందనీయమ ని బిఆర్ఎస్ యువనాయకులు ఉప్పల శ్రీధర్,స్వచ్ఛంద యువజన సంఘాల రాష్ట్ర నాయకులు ఈదునూరి శంకర్‌లు కొనియాడారు. ఈకార్యక్రమంలో పెండ్యాల రమేష్‌బాబు,పాలితం శ్రీనివాస్,ఊట్ల సురేష్‌లు పాల్గొన్నారు.

# 8వ వార్డులో కంటి వెలుగు శిభిరం ప్రారంభం

### ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
### మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్ భాగ్యలక్ష్మీ పిలుపు

పెద్దపల్లి, ఫిబ్రవరి 03(మనం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిభిరాన్ని 8వ వార్డులో కౌన్సిలర్ భాగ్యలక్ష్మీతో కలిసి మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ శ్రీనివాస్‌రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. కంటి వెలుగు శిభిరానికి వచ్చిన వార్డు ప్రజలతో మమేకమై కౌన్సిలర్ భాగ్యలక్ష్మీ ఆప్యాయతతో పలకరిస్తూ అందరికి కంటి పరీక్షలు చేయించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ భాగ్యలక్ష్మీ పిలుపునిచ్చారు.

**ఇంటి ముంగిట కౌన్సిలర్ (భాగ్యలక్ష్మీ)**
**కరపత్రాలను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్**

8వ వార్డు కౌన్సిలర్ సేవారత్నా బొంకూరి భాగ్యలక్ష్మీ స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా తలపెట్టిన ఇంటి ముంగిట కౌన్సిలర్ అనే కార్యక్రమాన్ని తలపెట్టారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు మరియు ప్రజల అభిప్రాయ సేకరణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మెడికల్ సూఫర్ వైజర్ డా.ఫర్హామక్నున్ ఎలిజబెత్ రాణి,డీఈఓ సునయన,ఏఎన్ఎంలు రాణి,శైలజ,తిరుమల,అషలుడ్ రాజేశ్వరి,ఆర్ రేణుక, వి.స్వప్న,బి.రేణుక, ఆర్‌పీ



ఫర్హాన,అప్టోమెట్రిస్ట్ మరియు వార్డు ఇంచార్జీ గద్దల శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ పులిపాక రాజు, అల్క జవాన్,ఇష్కిళ్ల జయరాజు,సిబ్బంది ఎల్లమ్మ, సతీష్, దొడ్డె బాపు,ప్రేంకుమార్,చిట్యాల లక్ష్మయ్యలతో పాటు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల్లో దేశానికి దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం

### రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఫిబ్రవరి 03(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని మనరాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికేదిక్సూచిగా నిలుస్తున్నాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకం టి చందర్ అన్నారు. గురువారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో షాధీముబారక్ చెక్కులతో పాటు కేసీఆర్ చిత్రపటం,నూతన సంవత్సర క్యాలెండర్‌ను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపేందుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలకు,అన్ని మతాలకు,సకల వర్గాల సంక్షేమం కోసం అహర్నిషలు కృషిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో




కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్,ధరణీ స్వరూప,సాగంటి శంకర్,పాముకుంట్ల భాస్కర్,కోఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను,రఫీక్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మనం జనం కోసం... అక్షర యజ్ఞం... తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ క్రైమ్, గంగాధర, గన్నేరువరం, మానకొండూర్ రూరల్.
జగిత్యాల జిల్లా : జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, ఎడ్యుకేషన్, దరూర్ క్యాంపు, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, సారంగాపూర్, గొల్లపల్లి, మల్యాల, ఎండపల్లి,
రాజన్న సిరిసిల్ల జిల్లా : సిరిసిల్ల క్రైమ్, సిరిసిల్ల ఆర్.సి., రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, వేములవాడ ఆర్.సి., ముస్తాబాద్.
పెద్దపల్లి జిల్లా : పెద్దపల్లి / ఆర్.సి., టౌన్, రూరల్, రామగుండం, కోల్‌సిటి, జూలపల్లి, ఓదెల, పాలకుర్తి, అంతర్గాం, 8ఇన్ క్లైయిన్ కాలని, బసంత్‌నగర్.
మనం జనం కోసం... అక్షర యజ్ఞం... తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన, కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.
కె. తిరుపతి రెడ్డి
బ్యూరో ఇంచార్జ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా
సెల్ : 83339 98076